# ప్రేయసి ఆకలి

## సి.ఎస్.రావు

సూట్‌కేసు పక్కనే పెట్టుకొని శ్రద్ధా ంద ఘాట్ రేవులో ఓ పావంచా ంద కూర్చుని మూర్తికోసం, గోపాలంక ం యెదురుచూస్తున్నాము. ముగ్గురం ంపి శ్రీరామ నవమికి భద్రాచలం వెళా ని ప్రయాణం. వాళ్లింతకీ రావడంలేదు. ల్లి వారడానికి యింకా రెండుగంటల ం వుంది. లాంచీ బయలుదేరడానికి సిద్ధ గా వుంది. యాత్రీకులు లాంచీ ఎక్కుతున్నా ు. వాళ్ళొచ్చేదాకా చేసేదిలేక గోదావరిని చూ స్తూ కూర్చున్నాము.

**గోదావరి** నిర్మలంగా వుంది. నింగి ని తారలు, చందమామ, మేఘాల ంత బొమ్మలు గోదావరిలో లీలగా క లు తున్నాయి. అది చూస్తూంటే నింగి ంకి దిగివట్లుంది. తేటపేటి చిరుకెరటాల అల్లి ల్లి పరుగులు రేవులోని లాంచీలను, పడవ ను మెల్లగా ఊయల లూపుతున్నాయి. ఆ ెర టాలు వొచ్చి శ్రద్ధానందఘాట్ మెట్లకు ి లి విరుగుతూంటే గజ్జల పాపాయి పరు ల సవ్వడి వినవస్తోంది.

మూర్తి, గోపాలం వచ్చారు.

"ఇంత ఆలస్యం యేవిట్రా?" అనా ను కాస్త చిరాగ్గా.

"మెళకువ రాలేదురా" అనా డు గోపాలం

"పదండి. లాంచీ బయలుదేరబోతో ..." అని తొందరచేశాను వాళ్లిద్దర్నీ.

ముగ్గురం కేబిన్‌లోకి చేరాం.

మేం ఆర్ట్సు కాలేజీలో బియ్యే చ వు తున్నాం. మా వేషం, హడావిడీ సి 'పీళ్లతో యెందుకొచ్చిన గొడవ' అను ని మాకు ప్రత్యేకంగా కేబిన్ యిచ్చాడు లా చీ కండక్టరు.

కేబిన్‌లో మేమూ—

లాంచీకి యిటూ అటూ రెండు గు ు పడవలు-

పడవల్లో యాత్రీకులు.

యాత్రీకుల్లో ఆడా, మగా, పిల్లలు.

కేబిన్ వెనక లాంచీ బాడీలో మరికొందరు యాత్రీకులు. కేబిన్‌కి ముందు లాంచీ యింజను.

లాంచీ బయలుదేరింది.

'డుప్ డుప్' మని యింజను చప్పుడు.

ఆ యింజను శబ్దాన్ని మింగేసేలా యాత్రీకుల 'గోవిందా' బొబ్బలు.

రైలు బ్రిడ్జీకిందనించి లాంచీ గోదావరిని చీల్చుకొని ముందుకి దూసుకుపోతోంది. ఇంజను అల్లరీ, గోదావరి గలగలలూ వినడానికి గమ్మత్తుగా వున్నాయి. ఉన్నట్టుండి చుక్కానీ పట్టేవాడు "హోప్పా!" అని అరుస్తున్నాడు. ఆ అరుపును అనుసరించి యింజను వేగం మారుతోంది.

కాస్సేపు కాబిన్‌లో కూర్చున్న తర్వాత లాంచీ టాపుమీద కొచ్చాం. గోదావరిమీది నుంచి వీస్తున్న చల్లగాలి యెంతో హాయిగా వుంది. వెలుగింకా బాగా రాలేదు. రెండేళ్ల పాటు కాలేజీ చదువులతోటీ, పరీక్షలతోటీ దిమ్మెక్కిపోయిన మా మెదడులకి ఆ ప్రయాణం ఒక పెద్ద రిలీఫ్‌గా వుంది. అరడజను మంది పిల్లలతోటీ భర్తతోటీ కాపరం చేస్తూ వంటింటి పోపువాసనలతో దిమ్మెక్కిపోయిన యిల్లాలు సరదాగా భర్తను వెంట వేసుకొని హనీమూన్‌కి వెళ్లినంత హాయిగా వుంది మాకు ఆ ట్రిప్పు.

బాగా తెల్లవారింది. ఆకాశంతో బాటు గోదావరి కూడా లేత బంగారుకాంతులు విరజిమ్ముతోంది. గోపాలం కాబిన్‌లోంచి ఫ్లాస్కు తెచ్చి నాకూ, మూర్తికీ కాఫీ యిచ్చాడు. వాడూ కాస్త తాగాడు. కాస్సేపటికి సూర్యుడు దిగంతంనుంచి రెండుబారలు పైకి లేచాడు. ముగ్గురం కేబిన్‌లోకి వెళ్ళిపోయాం.

మేము కావలసిన సరంజామాతోటే బయలుదేరాం. పేకలు, సిగరెట్లు, బిస్కట్ పాకెట్లు, రేజరుసెట్టు, బ్రషు, పేస్టు వగైరాలన్నీ వున్నాయి. ముస్తాబయ్యాం. సిగరెట్లు తాగుతూ పేకాట మొదలుపెట్టాం. కాలం లేడి పిల్లలా పరిగెడుతోంది.

సూర్యకాంతి పెరుగుతున్నకొద్దీ మాకు ఆకలి పెరుగుతోంది. తెచ్చుకున్న బిస్కట్లు నములుతూ ఫ్లాస్కులో వున్న కాఫీ తాగుతున్నాం. పన్నెండుగంటల వేళకి సూర్యుడు నడినెత్తికొచ్చాడు. బిస్కట్టు పాకెట్లూ అయిపోయాయి. ఫ్లాస్కు ఖాళీ అయిపోయింది.

"ఏడిచే పిల్లాణ్ణి వూరుకోబెట్టే బిస్కట్లు మా ఆకల్ని యెక్కడ జోకొట్టగలవు" అనుకున్నాను. నాకు బాగా ఆకలిగా వుంది. వాళ్లకీ ఆకలిగానే వుండి వుంటుంది. ఆకలి సంగతి యెత్తకుండా సిగరెట్టుమీద సిగరెట్టు కాలుస్తున్నాం. పేక ఆడుతూనే వున్నాం. రాళ్ళు తిన్నా అరిగే వయసు. ఇంటి దగ్గరే వుంటే యీ పాటికి పొద్దున్న టిఫినూ, పది గంటలకి భోజనం అయిపోయి మధ్యాహ్నం టిఫినుకి తయారుగా వుండేవాళ్లం. కానీ తినడానికేమీ యేర్పాట్లు చేసుకురాలేదు. ప్రయాణం హడావిడేకానీ అవసరాల సంగతీ, జాగ్రత్తల సంగతీ మనసుకి తట్టలేదు.

ఆకలి విజృంభించడంతో పేకాట కట్టేసి పక్కనే వున్న పడవ అంచునుంచి వంగి పురిషళ్ళతో నీళ్ళు తీసుకు తాగాం. ఆకలి చల్లారలేదు.

పైగా మేం పడవ అంచుకి వెళ్లేటప్పుడు యాత్రీకులు ఆరగిస్తున్న పొట్లాల్లో అటుకులు, పులిహోర, అరటిపళ్ళు, లాంటి రకరకాల పదార్థాలు చూసేసరికి ఆకలి మరీ రెచ్చిపోయింది.


అడగాలంటే మొహమాటం. అడగందే అమ్మైనాయినా పెట్టదు. వాళ్ళంతా కడుపారా తింటూంటే మేం కళ్లారా చూస్తూ కూర్చున్నాము.

"దగ్గర్లో హోటల్సు యేమీ వుండవా?" అన్నాడు గోపాలం.

"గోదావరి మధ్యలో హోటలేవిట్రా?" అన్నాను నేను.

"వాడున్నాడోయ్."

"మనకోసం వాడాపుతాడేవిటి? అయినా



వొడ్డున చెట్లూ, మొక్కలు, యిసుక ప్ప యింకేం కనపడటంలేదు" అన్నాను.

ఏమీ తోచక మా గోపాలం కేబిన్ నక వున్న కిటికీలోంచి లాంచీ బా ోకి చూశాడు. అలా చూస్తూ వుండిపోయి మా సంగతే మర్చిపోయాడు.

"ఏవిట్రా అలా చూస్తూవుండిపోయా ్" అన్నాడు మూర్తి.

"మంచి చిత్రమైన కేసురా" అ డు మా వైపు తిరక్కుండానే గోపాలం.

మే మిద్దరం కూడా లేచి చూ ం. బనీను, కాకీనిక్కరు వేసుకొని, న టట నామాలు పెట్టుకొని అరవై పైదాటిన డు, అతని పక్కనే ముప్ఫైదాటని ఒకావిడ కని పించారు. వేషం చూస్తే అతను రి ర్డు కానిస్టేబిల్‌లా వున్నాడు. అతని ళ్ళ వాళ్లో పెట్టుకొని నొక్కుతున్న ఆ ము ఫ యేళ్లావిడ అతనికి రెండో పెళ్ళాంలా గో, మూడో పెళ్ళాంలాగో వుంది.

ఆవిడ మా గోపాలాన్ని వ గా చూస్తోంది. అది గమనిస్తూన్న రిటైర్డు ని స్టేబిలు "కాళ్ళు నొక్కమంటే దిక్కు లు చూస్తావేమిటి?" అని చిరాకుపడ్డాడు.

"ఊ! నొక్కుతున్నాగా" అంద డ కాస్త గట్టిగా నొక్కుతూ.

మా గోపాలం అలా చూస్తూ ని ండి వుండకపోతే ముసలాడు కునుకుతీసేవాడే ా. మా వాడి చూపులు ఆ ముసలాడి క ్తో నలుసుల్లా తాకడంతో పడుచుపెళ్లాన్ని కంటికి రెప్పలా చూసుకుంటున్నాడు.

అభిమానంతో కాదు. అనుమానంతో.

"చూసింది చాల్లే. కూర్చో" అని మా గోపాలం జబ్బపట్టుకుని కూర్చోపెట్టాను కేబిన్‌లో.

"పిల్లలకోసం యాత్ర కాబోలు పాపం!" అన్నాడు గోపాలం.

"వాళ్ల యాతన వాళ్ళని పడనీ. వెళ్లేది భద్రాచలం. నువ్వు గోపాలానివన్న సంగతి మర్చిపోయి, యీ రెండ్రోజులూ రాముడిలా వుండరా" అన్నాడు మూర్తి కొంటెగా.

"నే నావిడకోసం కాదోయ్ చూసేది. పక్కనే అరటిపళ్ళ గెలుంది. మచ్చిక చేసుకుంటే ఓ అత్తం యిస్తుందేమోనని!" అన్నాడు గోపాలం చిరుకోపంగా.

"మరైతే వెళ్లి అడుగు" అన్నాను.

"ఆ ముసలాడి వాలకం చూస్తే అడిగితే నన్నూ ఆవిడినీ తన్నేలా వున్నాడు."

"అయితే నోరుమూసుక్కూర్చో."

"నోరు మూసుకుంటే ఆకలెల్లా తీరుతుంది?"

"ఓ పనైయ్. లాంచీ సరంగు దగ్గరకి వెళ్ళు. వెనక వంటచేస్తూ వుంటాడు. ఈ పూటకి మనకి కూడా వంట చేసిపెట్టమను. డబ్బులిస్తామని చెప్పు" అని సలహా యిచ్చాను.

"ఆ భోజనం మనం చేయగలమా?" అన్నాడు గోపాలం.

"ఆలీలేదు చూలీలేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లు-సరంగిని అడగాలేదూ వాడు ఒప్పుకోలేదూ, వాడు చేసిన వంట చూళ్ళేదు. ముందే ఆ భోజనం మనం తినగలమా అని పేర్లు పెట్టడం-ఓ ప్రక్క ఆకలితో చస్తూంటేనూ," అని చిరాకు పడ్డాడు మూర్తి గోపాలాన్ని.

"సరే నాయనా. వెడతానుండు," అని మా గోపాలం సరంగి దగ్గరకి వెళ్ళాడు. వాడి మాట చాతుర్యంతో 'వీలుపడదు' అన్న సరంగిని వొప్పించి వచ్చాడు.

"ఏవన్నాడు?" అని అడిగాడు మూర్తి ఆత్రంగా.

"ఒప్పుకున్నాడు. ఓ అరగంటలో రమ్మన్నాడు" అని జవాబిచ్చాడు గోపాలం పజిలుకి కరెక్టు సొల్యూషను కనుక్కున్న వీరుడిలా.

"మరి కూరలు?"

"వాళ్ళతోబాటే మనమూ అట!"

"అలాగే కానీ," అన్నాను.

అరగంట ఎప్పుడు గడుస్తుందా, సరంగు ఎప్పుడు పిలుస్తాడా అని పైకి గంభీరంగా వున్నా లోలోపల వెయ్యి కళ్లతో ఎదురు చూశాం.

మొత్తానికి సరంగు పిలిచాడు. ఆత్రంగా వెళ్లాం.

"ఆకుల్లేవు బాబూ! ఏదో సద్దుకోండి

మరి," అంటూ అల్యూమినియం కంచాః
వడ్డించిన వేడి వేడి అన్నం మా ముగ్గ
ముందూ పెట్టాడు.

ఆ కంచాల్లో అన్నం తప్ప కూ
పచ్చడి, పప్పులాంటివి ఏమీ లేవు. మొః
మొహాలు చూసుకున్నాం. ఆ వేడి అన్నం
మరుగుతున్న పప్పుచారు నాలుగైదు
టెం చొప్పున వడ్డించాడు. పప్పుచారు వాః
కమ్మగా వుంది.

వలవవి ఉల్లిపాయలు మాకు తలొః
యిచ్చి "నంజుకోండి, బాగుంటుంః
అన్నాడు వరంగు.

ముగ్గురం మా రడిగి మరీ తిన్నాం.

అంత అన్నం అంత యిష్టంగా అ
వరకూ తిన్నట్టు గుర్తులేదు మాకు.

ఆ వడవ వరంగుపెట్టే పప్పుచా
అన్నం తింటూ రెండు రోజుల్లో భద్రాచ
చేరాము.

* * *

ముప్పైయేళ్ళ క్రితంనాటి ప్రయాణవ
ఆ ప్రయాణం తర్వాత మేం ముగ్గురం వ
దొరికిన దారుల్లో ముప్పై యేళ్ళు జీ
యానం చేశాం. ఉన్నత బాధ్యతలు
హించాం. ఆస్తులు సంపాదించా
సంఘంలో పేరు ప్రతిష్టలు పోగుచేస్తున్నా
గోపాలానికి తల నెరిసిపోయింది.
మూర్తి పళ్ళు కట్టించుకున్నాడు.
నాకు బట్టతల.


రిటైరయిపోయి ముగ్గురూ మళ్ళీ
మంద్రీ చేరుకున్నాం. సాయంత్రపువేళ గ
వరి గట్టువే వడిచి శ్రద్ధానంద ఘాట్
కాస్సేపుకూర్చొని యింటికి చేరుకుంటున్నా

ఒక రోజున మా గోపాలం గోదాః
పాయలు చేసుకుంటూ పోతున్న లాం
చూసి "ఒక్కసారి మనం ముగ్గురం ః
చలం ట్రిప్పువేస్తే యెలా వుంటుం
టావు?" అన్నాడు నా వంక చూసి.

"ఎప్పుడో స్టూడెంటు లైఫ్‌లో వెః
నాకూ వెళ్ళాలనే వుంది," అన్నాను నేః

"రైట్. పిల్లాజిల్లా బాదరబంది పెట్
కుండా వెనకటిలాగే మన ముగ్గు
వెడదాం. నవమికి వెళ్ళి కళ్యాః
చూసొద్దాం" బలపరిచాడు మూర్తి.

ముగ్గురం బయలుదేరాం స్వామి కః
జానికి. ఈసారి మా హోదాకి తగ్గట్టుగా ః
సదుపాయాలూ అమర్చుకొని బయలుదేః




ఇంట్లోని ఆడవాళ్లు స్వీటు కారేజీలో పులి
హోర, అవడలు, పూతరేకులు లాంటివి
యేవేవో పెట్టారు. మా గోపాలం వాడికి
కావాల్సిన చేగోడీలు మిరపకాయబజ్జీలు
లాంటి అనుపానాలు కూడా తెచ్చుకున్నాడు.

ప్రయాణం సాగుతోంది.

ఆడుకుందుకు పేకలున్నాయి. కాల్చడానికి
సిగరెట్లున్నాయి. తినడానికి పుష్కలంగా
తిండి వుంది.

సూర్యుడు నడినెత్తికొచ్చాడు. మేం పేక
ఆడుతూనే ఉన్నాం. సిగరెట్లు కాలుస్తూనే
వున్నాం. పెద్ద ఫ్లాస్కులోని కాఫీ తాగు
తూనే వున్నాం.

సూర్యుడు పడమటికి వాలాడు.

అయినా మాకు అంత ఆకలిగాలేదు.
'తిన్నా, తినకపోయినా ఫరవాలేదు' అన్న
ట్టుంది.

మొత్తానికి ముగ్గురం యేదో యెంగిలి
పడ్డాం.

మర్నాడు మధ్యాహ్నం నాకో ఆలోచన
వచ్చింది. చిన్నతనంలోలా సరంగు సడిగి
పప్పుచారూ అన్నం ఉల్లిపాయనంజుతో
తింటే ఎలా వుంటుందా-అని.

మా వాళ్ళతో చెప్పకుండా సరంగును
ఒప్పించివచ్చాను. ఆ భోజనం చేయడానికి
ముగ్గురం వెళ్లాం. సరంగు వొడ్డించాడు. ఈ
సారి కూర కూడా వుంది కంచంలో.

సరదాపడి తిన్నాం కాని వెనక వయ
స్సులో వున్నప్పుడు తిన్నదాంట్లో సగం
కూడా తినలేకపోయాం.

చేతులు కడుక్కుని కాబిన్‌లోకి వచ్చి
కూర్చున్నాం.

"చిన్నతనంలో ప్రయాణంమీద సర
దాతో తినడానికి యేర్పాట్లేవీ చేసుకోకుండా
బయలుదేరాం. అప్పుడు చచ్చే ఆకలివేసింది.
పప్పుచారు అన్నం అమృతంలా మింగేశాం.
ఇప్పుడు అన్ని ఏర్పాట్లూ చేసుకొని వచ్చాం.
తిండికి లోటులేకుండా అన్ని జాగ్రత్తలూ
తీసుకున్నాం. వయసు పెరిగింది. ఆకలి చచ్చి
పోయింది," అన్నాడు గోపాలం.

'నిజమె' అనిపించింది నాకు.

"ఆనాటి ఆకలి వేరు. ఈనాటి ఆకలి
వేరు. నిజంగా ఆకలి ఎంత తీయనిది," అను
కున్నాను.

మూర్తి మాత్రం "ఆకలి కూడా ఒక
వరం రా," అన్నాడు.

